

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 23 మార్చి, 2025 | 8 పేజీలు

ఏప్రిల్ 6 నుండి 14 వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : కడప జిల్లా ఒంటిమిట్టశ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో ఏప్రిల్ 1న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, ఏప్రిల్ 5న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల

హెల్మెట్, సీట్ బెల్టులు ధరించండి..,

ప్రాణాలు కాపాడుకోండి :ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం: జిల్లాను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు ప్రజలకు సూచించారు. శనివారం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలు, ఎం.వి యాక్ట్ ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. హెల్మెట్ , సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకో వాలని, హెల్మెట్ , సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితం గా ఉంచుకోవచ్చున్నారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి... కార్లు, జీపులు నడిపే వారు తప్పనిసరిగా సీటు బెల్టు వేసుకోవాలని ఎస్.పి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యపు డ్రైవింగ్, వేగ నియంత్రణ లేకుండా వాహనాలు నడిపేవారు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కేసులు నమోదు చేశామని ఎస్పీ తెలిపారు.

మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం

జల భద్రతతోనే భవిత సురక్షితం

ఎమ్మెల్యే అరవ శ్రీధర్,కడప కుడ ఛైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం జల భద్రతతోనే భవిత సురక్షితం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు సుబ్రమణ్యం పొలంలో రూపానందరెడ్డి, ముక్కావారిపల్లిలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఇద్దరు గడ్డపార పట్టుకుని త్రవ్వి ఉపాధి హామీ పథకం అద్వర్యంలో ఫారంపాండ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నకారు రైతుల పొలాల్లో నిర్మించే ఈ ఫారంపాండ్లతో ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి పొలంలో లోతట్టు ప్రాంతాలో నిల్వ చేసేందుకు ఫారంపాండ్లు ఉపయోగపడతాయన్నారు. ఫారంపాండ్లలో నిల్వ ఉన్న నీటితో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫారంపాండ్ల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఫారంపాండ్స్ నిర్మాణంలో ఉపాధి హామీ సిబ్బంది పాత్ర కీలకం అన్నారు. ఆదునిక యుగంలో నీరు ఆర్థిక వస్తువుగా మారిందన్నారు. ప్రతి నీటి బిందువు ఆత్మబంధువు కావాలన్నారు. నింగి నుంచి రాలే ప్రతి చినుకును ఒడిసి పట్టాలన్నారు. భావితరాలకు జీవధారను వారసత్వంగా అందించాలన్నారు. ఫారంపాండ్స్ తవ్వకం ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల చంద్రశేఖర్,కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి,పిఎస్ వేణు,ఎపిఓ మృత్యుంజయనాయుడు, మాజీ ఎంపిటిసి వల్లెపు భారతి,కట్టా గుండయ్యానాయుడు, సంగరాజు రవికుమార్ రాజు,యామల సిద్దేశ్వర, తిరుపతి శేఖర్,కొలవల సుబ్బరామిరెడ్డి,పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, తిమ్మిశెట్టిపల్లి మణి, కంచిరాజు రామరాజు,సాలవ రమణరాజు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల దాహార్తికి గండికోట నీరు!

ఎమ్మెల్యే 'ఆది' చొరవతో ప్రతిపాదనలు -రూ.117 కోట్లతో అంచనా రూపకల్పన -పథకం పునరుద్దరణకు జీవం పోసిన ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల -24 గంటల నీటిసరఫరాకు అవకాశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతమైన ఎర్రగుంట్ల పురప్రజల తాగునీటి కష్టాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా గండికోట జలాశయం నుండి నీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి చొరవతో ప్రజారోగ్య శాఖ ఆ మేరకు రూ.117 కోట్ల అంచనా వ్యయంతో నివేదికలు రూపొందించింది. ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంకు ఈ మొత్తాన్ని మంజూరు చేయనుంది. నిజానికి 2019లో ఆదినారాయణరెడ్డి మంత్రి హోదాలో ఈ పనులకు శంకుస్థాపన చేసిన విషయం విదితమే. అయితే అనంతరం ప్రభుత్వం మారడంతో ఈ పనులు అటకెక్కాయి. తిరిగి తాజాగా కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం, ఎమ్మెల్యేగా ఆదినారాయణరెడ్డి విజయం సాధించడంతో గండికోట నీటి పథకానికి జీవం పోశారు. ప్రస్తుతం ఎర్రగుంట్ల పురపాలికకు ప్రొద్దుటూరు వైపు నుండి పెన్నా, కమలాపురం వైపు నుండి పాపాగ్ని నదుల ద్వారా నీటిసరఫరా కొనసాగుతోంది. అయితే అవసరాల మేరకు నీరు సరిపోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎర్రగుంట్ల ప్రజలకు 24 గంటలు నీరు సరఫరా అయ్యేలా చూడాలన్న భావనతో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి పథకం పునరుద్దరణకు చర్యలు తీసుకున్నారు. ఆ మేరకు ప్రజారోగ్య శాఖ అధికారులు కొన్ని రోజుల క్రితం పట్టణంలో పర్యటించి ప్రతిపాదనలు సిద్దం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఇదిలా ఉండగా ఈ పనులలో భాగంగా కొట్టంబడి ప్రాంగణంలో 10లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం, ప్రకాశ్నగర్ ప్రాంతంలో 6లక్షల 50వేలు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 7లక్షల 50వేల లీటర్ల నీటి సామర్థ్యంతో కూడిన ఈఎల్ఎస్ఆర్ ట్యాంకులను (ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్లు) నిర్మించనున్నారు. ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణానికి 250, 200, 150 డయా మీటర్ల వెడల్పు సామర్థ్యం కలిగిన హెచ్డిపిఇ పైపులను వినియోగించనున్నారు. గండికోట నుంచి ఎర్రగుంట్ల వరకు సుమారు 50 కి.మీ. మేర ప్రధాన పైపులైన్తో పాటు పట్టణ పరిధిలో 30కి.మీ. మేర తాగునీటి సరఫరాకు ఏర్పాటు చేయదలచిన పైపులు ఇప్పటికే స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో భద్రపరచి ఉన్నారు. మొత్తంగా ఈ పథకం కార్యరూపం దాల్చడం ద్వారా పురవాసుల చిరకాల వాంఛ నెరవేరినట్లు అవుతుంది. ఈ పనులను సాధించిన ఎమ్మెల్యే ఆదికి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు వ్యక్తం చేయడంతో పాటు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఏప్రిల్ 6 నుండి 14 వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి) వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి. 06-04-2025 ఉదయం ధ్వజారోహణం (ఉదయం 9.30 నుండి 10.15 గంటల వరకు వృషభ లగ్నం) రాత్రి - శేష వాహనం 07-04-2025 ఉదయం వేణుగానాలంకారము రాత్రి హంస వాహనం 08-04-2025 ఉదయంవటపత్రశాయి అలంకారము రాత్రి సింహ వాహనం 09-04-2025 ఉదయం నవనీత కృష్ణాలంకారము రాత్రి హనుమంత వాహనం 10-04-2025 ఉదయం మోహినీ అలంకారము రాత్రి గరుడసేవ 11-04-2025 ఉదయం శివధనుర్భాణ అలంకరణరాత్రి కళ్యాణోత్సవము/ గజవాహనము 12-04-2025 ఉదయం రథోత్సవం 13-04-2025 ఉదయం కాళీయమర్దనాలంకారము రాత్రి అశ్వవాహనం 14-04-2025 ఉదయం చక్రస్నానం రాత్రి ధ్వజావరోహణం.ఏప్రిల్ 15వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

విశాలాంధ్ర-కడప క్రైం :యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి సూచించారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణా రెడ్డి మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు సూచనలు : ఎస్ఐ

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని వాహనదారులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక సూచనలు కల్పించిన బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్రశేఖర్, స్థానిక ఐదు రోడ్ల కోడలి నందు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ప్రతి వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన మైనర్ బాలుర వాహనాలు నడిపిన చట్టరీతం నేరమని ప్రతి వాహనదారులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ నిబంధనలను సూచనలను వ్యతిరేకించకుండా ప్రతి ఒక్కరు పాటించాలని వారికి వాహన దారులకు సూచించారు. వాహనాలు నడిపేవారు లైసెన్స్, ఆర్ సి, సి బుక్కు తప్పనిసరి ఉపయోగించుకోవాలని సీట్ బెల్ట్, టు వీలర్ వాహనాలకు హెల్మెంట్ ధరించాలని ఏ ఒక్క నిబంధన వ్యతిరేకించిన వారిపై చట్టరీతంగా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఎక్కువ శాతం మైనర్ బాలురు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తల్లిదండ్రులు కూడా వారి బిడ్డలను వాహనాలు ఇవ్వద్దని పోలీసు సూచనలను పాటించే విధంగా చూడాలని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, మైదుకూరు, రూరల్ సీఐ శివశంకర్ సూచనలతో వాహనదారులకు అవగాహనను కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాల స్ఫూర్తితో కడప ఉక్కును సాధిద్దాం: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - మైదుకూరు :స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ విగ్రహం నెలకొల్పాలి ఏఐఎస్ ఎఫ్ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయస్సులోనే అమరులైన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల త్యాగాల స్ఫూర్తితో వారి సాధిద్దామని ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజ్ లు పిలుపునిచ్చారు. మైదుకూరు లో ప్రభుత్వం అధికారులు భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మార్చి 23 న స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో మైదుకూరులోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గృహం నందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్రఅధ్యక్షులు జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజ్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఉరికోయ్యను ముద్దాడినటువంటి మహనీయులు ప్రాణ స్నేహితులు భగత్ సింగ్ రాజ్గురు సుగదేవులు అని కొనియాడారు.వారి ప్రాణ త్యాగాలను కేంద్ర ప్రభుత్వం గౌరవించడం లేదన్నారు.అధికారికంగా ఎక్కడా వారి జయంతులు,వర్ధంతులు నిర్వహించడం లేదన్నారు.విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం అమలు చేయకుండా తాత్సారం చేస్తుంది అన్నారు.ముఖ్యమైనది కడప ఉక్కు ను విస్మరించి ఇక్కడి ప్రాంత ప్రజల మనోభావాలు దెబ్బతీసింది అన్నారు.ఇక్కడి వలసలు,కరువులు పాలకులకు కనిపించడం లేదన్నారు.యువత ఉద్యోగాలు ఉపాధి లభించక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అన్నారు.అలాగే కడపలో యువతకు ఆదర్శమూర్తి అయిన భగత్ సింగ్ విగ్రహం ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఆయన స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాడదామని యువతకు పిలుపునిచ్చారు.సమావేశంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేలు గోపవరం అట్లూరు సిద్ధవటం మండలాల రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు మండల వ్యవసాయ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్(ఏపీఎఫ్ఆర్) కింద రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ మరియు ఫామ్ మేకనైజేషన్(క్షేత్ర యాంత్రీకరణ) ఎస్ మామ్.. సబ్మిషన్ ఆన్ ఫామ్ మెషినరీ కింద రైతులు (వ్యవసాయ యాంత్రికరణ) కింద 50% సబ్సిడీ పోను రైతు చెల్లించాల్సిన మొత్తాలని తక్షణమే రైతు సేవా కేంద్ర సహాయకుల దగ్గర ఆన్లైన్ పేమెంట్ చేయాలి . పేమెంట్ చేసిన తర్వాత మాత్రమే ఆగ్రో సంస్థ ద్వారా సదరు కంపెనీలకి పర్చేస్ ఆర్డర్ జనరేట్ అవుతుంది. తర్వాత కట్టిన మొత్తానికి సంబంధించిన పరికరం లేదా సస్యరక్షణ పరికరం కావచ్చు, ట్రాక్టర్ ఆధారిత పరికరాలు గాని ఇవి వాళ్లకు ఒక వారం రోజు లోపల పంపిణీ చేయడం జరుగుతుంది. దాన్ని రైతు క్షుణ్ణంగా పరిశీలించుకొని నాణ్యతను కూడా చెక్ చేసుకుని సంబంధిత రైతు సేవ కేంద్రం మండల వ్యవసాయ అధికారి తనిఖీ చేసి ధృవీకరించిన తర్వాత యుటిలైజేషన్ సర్టిఫికెట్ జారీ చేస్తారు తదుపరి ఆ రైతులకు సంబంధించి సబ్సిడీ రాష్ట్రస్థాయిలో క్లెయిమ్ చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియ ద్వారా రైతులు త్వరిత గతిని అవసరమైన వ్యవసాయ పనిముట్లు పొందాలి. ఇది అత్యంత జాగ్రత్తతో చేసుకోవాలి ఎందుకంటే ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగుస్తోంది ..కాబట్టి ఇది చాలా మంచి అవకాశం. రైతు సేవ కేంద్రంలో సంప్రదించి వాళ్ళ పట్టాదారు పాసుబుక్కు, ట్రాక్టర్ ఆధారిత ఇంప్లిమెంట్ అయితే ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,బ్యాంకు పాస్ బుక్,ఆధార్ కార్డు మొబైల్ నెంబర్, వంటి పూర్తి వివరాలతో పేమెంట్ సిస్టం ఆన్లైన్ పేమెంట్ ఫోన్ పే ,డెబిట్ కార్డు వివరాలతో కెళ్లి అక్కడ రిజిస్ట్రేషన్, నాన్ సబ్సిడీ చెల్లిస్తే ఈ వ్యవసాయ పనిముట్లు 50% సబ్సిడీతో పవర్ స్ప్రేయర్ ,బ్యాటరీస్ ప్రేయర్ రొట వేటరు ,పవర్ టిల్లర్స్, బ్రష్ కట్టర్స్, ఇలాంటి ఏదైనా వ్యవసాయ పరికరాలు రైతులు పొందేందుకు అవకాశం కింద నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద వాటర్ క్యారింగ్ పైప్స్ వివిధ సైజులు ఉన్నాయి కాబట్టి అవి కూడా పొందవచ్చు రైతులు 50% సబ్సిడీ పొందాలంటే పూర్తి వివరాలకు మండలి వ్యవసాయ అధికారి గాని రైతు సేవా కేంద్రంలో గానీ సంప్రదించాలి.అదేవిధంగా ఇప్పుడు వేసవిలో పప్పు దినుసుల సాగు చేసుకోవచ్చు.ప్రతి రైతు సాగు చేసిన ప్రతి పంట ఎకరా విస్తీర్ణం కూడా మిస్ కాకుండా ఈ పంట కింద నమోదు తప్పని సరి.ఇప్పుడు వ్యవసాయ యాంత్రికరణ పథకం పొందాలంటే తప్పనిసరిగా ఈ- పంట నమోదు గత మూడు సంవత్సరాలలో ఏదో ఒక సీజన్లోనైనా పంట సాగు చేసి ఈ పంట నమోదు చేసుకొని ఉండాలి. లేకుంటే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై పొందలేని పరిస్థితి ఉంది.రైతులు గమనించగలరని

క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర-కడప : రామాపురం మండల పరిధిలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ల బెట్టింగ్ లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ మరియు రాయచోటి డిఎస్పి క్రిష్ణ మోహన్ల ఆదేశాలతో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. రామాపురం పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారాలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు తెలిపారు.వారు అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారని తెలిపారు.బెట్టింగ్ లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని తెలిపారు.. ప్రత్యేక బృందం తో పాటు తాను తమ సిబ్బందిలు కూడా నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హోటల్స్ లలో కూడా క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలిస్తామని తెలిపారు.తమ పిల్లల ప్రవర్తనపై తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని అయన సూచించారు.

తప్పతాగి మంటలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర- కడప: మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ. బీసీ కాలనీ చెందిన గంప తప్ప తాగి గంప చిన్న సుబ్బయ్య(55) మంటలో పడి మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.రామాపురం మండలం నల్లగుట్ట పల్లె పంచాయతీ బీసీ కాలనీ చెందిన కంప చిన్న సుబ్బయ్య శుక్రవారం సాయంత్రం పొలం వద్దకు వెళ్లి గట్టుకు నిప్పంటించడానికి వెళ్లాలని నిప్పిపెట్టి నిప్పులో పడి మృతి చెంచాడని రాత్రికి తన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య గంప సుబ్బమ్మ ఇంటి పక్కన వాళ్ళను అడిగినట్లు సమాచారం మరుసటి రోజు ఉదయం శనివారం ఆ గ్రామ పరిధిలోనే గొర్ల కాపరులు గొర్రెలను మేపుకొనుటకు వెళ్లి చూడగా ఎవరోనని గ్రామస్తులకు సమాచారము ఇవ్వడంతో వెంటనే పొలం గట్టు వద్దకు వెళ్లి చూడగా తన భర్త నిప్పులో పడి తన భర్తను గుర్తించి మృతి చెందాడని వెంటనే ఆమె రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతిని శివపరిచక్షె లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం శవ పరీక్ష నిమిత్తం శవాన్ని భార్యకు బంధువులకు అప్పగించారు. మృతునికి భార్య ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

మార్కెట్ వేలంపాట వాయిదా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తాత్కాలిక దిన కూరగాయల మార్కెట్ వాహన పార్కింగ్, మాంసం మరియు చేపల మార్కెట్ వేలం పాటను 25వ తేదికి వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

పొలం పిలుస్తుంటే... కదలరెందుకు..!

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి వ్యవ సాయ అనుబంధ శాఖల గ్రహణం పట్టింది. జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గలాల్లో గతేడాది సెప్టెంబరు నుంచి ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు పలు కార్యక్రమాలు నిర్వహించేలా కార్యాచరణ చేపట్టారు. ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పొలంబాట పట్టి రైతులను చైతన్యం చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు సూచించాల్సి ఉన్నా ఏదో మొక్కుబడిగానే జరుగుతున్నాయి.

అనుబంధ శాఖలు గైర్హాజరు

వ్యవసాయ శాఖతో పాటు ఉద్యాన, మత్స్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, మార్కెటింగ్ సిబ్బందితో పాటు ఆయా రంగాల్లో నిపుణులైన వారంతా వచ్చి రైతుల్లో అవగాహన కార్యక్రమాలు పెంచాలి. కానీ వ్యవసాయశాఖ మాత్రమే కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కనీసం సచివాలయాలు, రైతు సేవా కేంద్రాల్లో ఉండే ఉద్యానశాఖ సిబ్బంది కూడా హాజరుకావడం లేదని రైతులు వాపోతున్నారు.

హాజరయ్యే రైతులు తక్కువే

గ్రామాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముందుగా వ్యవసాయశాఖ తెలియజేస్తున్నా సమావేశాలకు హాజరయ్యే రైతులు తగ్గుతున్నారు. వరి, శనగ,పసుపు,జొన్న వంటి పంటల పైనే వ్యవసాయశాఖ పలుసార్లు సూచనలు చేయడమే తప్ప ఇతర శాఖలు వచ్చి సమస్యలను పరిష్కారం చేస్తే బాగుంటుందంటున్నారు.

మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి రెండు రోజులు గడిచిన బంధువులు ఎవరూ లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ రావును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి శనివారం ఉదయం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, శ్రీరామ్, ప్రసన్న కుమార్, రమేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

చిన్నకొత్తపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామంలో శనివారం శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, సామాజిక సేవకులు, రాజకీయ ప్రముఖులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సహకరించారు. ఈ వైద్య శిబిరాన్ని రమాదేవి హాస్పిటల్ నుండి డాక్టర్ వెంకటరమణ నేతృత్వంలో నిర్వహించారు. గ్రామ ప్రజలకు కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, డయాబెటాలజీ, న్యూరాలజీ, ల్యాపరోస్కోపిక్ సర్జరీ వంటి విభాగాల్లో నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో కూడా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అపహాస్యం చేశారు

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు యాటకరాంగా నిర్వహించారు, టిడిపి, జనసేన నాయకులకు సిగ్గు, మానం లేదని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. వైసిపి నాయకులు ఎప్పుడు కూడా హుందాతనంతో వ్యవహరిస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం సాయంత్రం వైసీపీ కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కేవలం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా, వెటకారంగా నిర్వహించారనేది ప్రజలందరూ చూశారన్నారు. ఇప్పటినుండి సీఎం చంద్రబాబును గారు అని సంబోధించకుండా చేసుకున్నారన్నారు. జబర్దస్త్ కార్యక్రమంలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు.జీవితంలో ఎప్పుడు నవ్వని చంద్రబాబు వెక్కిలి నవ్వులు నవ్వారు, కనీస సంస్కారం లేకుండా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఎకిలి నవ్వులు ఎందుకు అని ప్రశ్నించారు.కేవలం జగన్ ను హేళన చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారా? అని అన్నారు.ఇవన్నీ మానుకుంటే చంద్రబాబు కు బాగుంటుంది అని హితవు పలికారు. సిగ్గు లేకుండా, హుందాతనం లేకుండా ప్రవర్తించిన గ్రీష్మ అనే మహిళకు ఏ విధంగా ఎమ్మెల్సీ ఇచ్చావో స్పష్టం చేయాలన్నారు. టీడీపీలో ఎంతో మంది సీనియర్లు, నాయకులను కాదని రౌడిలకు పదవులా? అని ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఫిర్యాదు చేస్తే పోలీసులు స్పందించడం దారుణం అన్నారు.టిడిపి, జనసేన నాయకులకు సిగ్గు మనం లేదు,వైసీపీ నాయకులు హుందాతనం తో ప్రవర్తిస్తారు అన్నారు. సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. 11 గారు అనే వాళ్లకు చెప్పేది ఒక్కటే.. ఎవరు పేరు చెబితే నిద్ర కూడా రాదో, భయపడతారో, ఎవడి పేరు చెపితే ప్రజా సంక్షేమాన్ని గుర్తు వచ్చే నాయకుడు ఒక్క జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు.

ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు

విశాలాంధ్ర - మైదుకూరు :మైదుకూరు పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి వ్యాపారస్తులు రోడ్డుకు అడ్డంగా దుకాణాలు పెట్టి వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగడంతో వాటిని మైదుకూరు ఎస్సై చిరంజీవి పోలీసులు తొలగించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించేలా దుకాణాలు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని హెచ్చరించారు. పట్టణంలోని నాలుగు రోడ్లు వెంబడి రోడ్డు కు అడ్డంగా ఉన్న దుకాణాలను ఖాళీ చేయించారు.

సీసీ కెమెరాల ద్వారా నగదు రికవరీ

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : రాయచోటికి పట్టణానికి చెందిన ఒక మహిళ ఆసుపత్రిలో తన పర్సు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్కు రాగా సదరు సంఘటనపై రాయచోటి బీవీ చలపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శనివారం (సురేంద్ర హోంగార్డ్) సీసీ కెమెరాలు అన్నీ కూడా క్షుణ్ణంగా పరిశీలించి ఆమె పోగొట్టుకున్నటువంటి నగదును ఆమెకు అప్ప చెప్పడం జరిగినది. కావున ప్రజలందరికీ తెలియజేయడం ఏమనగా మీరు మీ మీ నివాస ప్రదేశాల్లో మరియు మీ ప్రదేశం లో సీసీ కెమెరాలు అమర్చుకుని ఎడల అవి మీకు మరియు మీ చుట్టుపక్కల వారికి భద్రత కల్పిస్తాయి

మంత్రి ఫరూక్‌ని పరామర్శించిన సోమిరెడ్డి

విశాలాంధ్ర -అట్లూరు: మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి ఫరూక్ గారి సతీమణి షెహనాజ్ అనారోగ్యంతో మృతి చెందడం, ఆయనను శోకసంద్రంలో ముంచేసింది. ఫరూక్ కుటుంబ సభ్యుల దుఃఖాన్ని వర్ణించేందుకు మాటలు కూడా చాలు కావు. ఈ విషాద సమయంలో బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డిలు హైదరాబాద్‌లోని ఫరూక్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో మీ వెంటే మేమున్నాం" అంటూ భరోసా ఇచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు నేతలు ఫరూక్ కుటుంబానికి మద్దతుగా నిలబడ్డారు.

ముగిసిన పోషణ బి పడాయిబి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - కడప: మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారం మూడవ రోజుతో ముగిశాయి ఈ శిక్షణ తరగతుల్లో గర్భవతులు బాలింతలు పిల్లల పెరుగుదలకు కావాల్సిన పోషకాలు కలిగిన ఆహారంతో పాటు 0-3లోపు పిల్లలకు పిల్లలకు అందించిన నవ చతన్ 3-6 లోపు పిల్లలకు అందించవలసిన విద్యా ఆధార్ శీలా బాలింతలలో రక్తహీనత పిల్లలలో ఎత్తుకు తగ్గట్టు బరువు తక్కువ ఉన్న వారి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గ్రోత్ మానిటరింగ్ తదితర అంశాలు శిక్షణ తరగతుల్లో తెలుసుకున్న 5 అంశాలను అంగన్వాడి కేంద్రాలలో అమలుపరిచి మహిళా శిశు సంక్షేమ శాఖకు మంచి పేరు తేవాలి ఈ మూడు రోజుల శిక్షణ తరగతులకు రిసోర్స్ పర్సన్ గా ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మజ రాణి హుస్సేనమ్మ సుజాత రెడ్డి వ్యవహరించారు.

రక్తహీనత నివారించండి -మహిళల ఆరోగ్యాన్ని కాపాడండి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ మండలం తొట్టిగారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని కొంగల వీడు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్‌లో జిల్లా టాస్కోర్స్ టీము సందర్శించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకు రక్తహీనత లేకుండా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటికల్స్ ఆఫీసర్ ఏ.రమేష్ రెడ్డి మాట్లాడుతూ రక్తహీనత లేకుండా ప్రతి ఒక్కరికి రక్త పరీక్షలు చేయించి రక్తహీనత ఉన్నటువంటి వారికి ఐరన్ మాత్రలు పోషకాహారము అందించాలన్నారు. అదేవిధంగా సచివాలయం పరిధిలోని గర్భిణీ స్త్రీలు అందరికీ కూడా బాలింతలకు రక్త పరీక్షలు చేయించి అంతర్జాలంలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ అరుణకుమారి, డిపిఎంఒ నారాయణ, హెచ్ఎంఐఎస్ రాజశేఖర్, ఏ.యస్.ఓ జాకబ్, బి వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రివతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏ.ఎన్.యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసగాడు అరెస్టు

అనుమానాస్పద వ్యక్తులపై సమాచారం ఇవ్వండి :సిఐ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పోలీసుస్టేషన్ వెనుకవీధిలో ఒంటరిగా నివాసం ఉంటున్న మహిళ మహబూబ్ బీని మోసం చేసి ఉంగరాన్ని తస్కరించిన కేసులో ఖాజీపేట గ్రామానికి చెందిన కొత్తపల్లి ఖాసీంపీరా అనే వ్యక్తిని శనివారం మెయిన్‌బజారులోని పాత ఎస్‌బిఐ బ్యాంకు ఏటీఎం వద్ద అరెస్టు చేసినట్లు ఎర్రగుంట్ల సీఐ నరేష్‌బాబు తెలిపారు. ఖాజీపేట గ్రామంలోని బీసీ కాలనీకి చెందిన ఖాసీంపీరా గత కొన్నేళ్లుగా చెడు వ్యసనాలకు బానిసై అప్పులపాలయ్యాడని వాటిని తీర్చే మార్గం లేక ఎలాగైనా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశ్యంతో వృద్ధులను టార్గెట్ చేసుకొని మోసగిస్తూ వారి వద్ద నుండి బంగారు వస్తువులను దొంగిలించుకుపోవడం అలవాటుగా మార్చుకున్నాడని సీఐ వివరించారు. ఈ కారణంగా ఖాసీంపీరాపై పలు పోలీసుస్టేషన్లలో కేసులు కూడా నమోదై ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీన మహబూబ్‌బీ వద్ద కూడా మాయమాటలు చెప్పి తాను బంధువునని చెప్పుకొని విహాహానికి ఆహ్వానించాడు. ఈ క్రమంలో బంగారు ఉంగరాన్ని తస్కరించినట్లు సీఐ వివరించారు. ప్రజలు తమ ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నా ఇళ్లలోకి వచ్చి మాటలు కలిపినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ నరేష్‌బాబు సూచించారు.

న్యాయవాదుల సంఘానికి నామినేషన్ల ప్రక్రియ పూర్తి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు రాయచోటి బార్ అసోసియేషన్ 2025 - 26 సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోవడానికి ఈనెల 29న జరగబోయే ఎన్నికలకు గాను శనివారం సాయంత్రం నాలుగు గంటలకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయినట్లు ఎన్నికల అధికారి కే.రాజ్ కుమార్ రాజు ప్రకటించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గంలో ఎన్నికల ద్వారా 7 మందిని ఎన్నుకోవలసి ఉండగా ఏడు పోస్టులకు గాను 17 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన ప్రకటించారు. అధ్యక్ష పదవికి గాను ఎన్.ప్రభాకర్ రెడ్డి, వై రమేష్ రెడ్డి ఉపాధ్యక్ష పదవికి గాను యు. ధనుంజయ్ కుమార్, టి.ఈశ్వర్, ఎం.ఎల్. రామచంద్రారెడ్డి, వై రామ్మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శికి పి.రెడ్డి భాష, పి శ్రీనివాసులు సహాయ కార్యదర్శులుగా డి .నాగ ముని, ఎం ఎం వి రమణ, రామ్ కుమార్ ట్రెజరర్ గా ఆదిరెడ్డి నాయక్ నాగరాజా స్పోర్ట్స్ సెక్రటరీగా వి సిద్దయ్య కే బాలచంద్ర లైబ్రరీ సెక్రెటరీగా టీవీ రమణ డి రామకుమార్ నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.

సాయిబాబా గుడిలో టిడిపి నాయకుల ప్రార్థనలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : శ్రీ శ్రీ శ్రీ సమర్థ సద్గురు శిరిడి సాయిబాబా విగ్రహ ప్రతిష్ట 25వ వార్షిక మహోత్సవం సందర్భంగా శనివారం రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్ కాలనీలో ఉన్న సాయిబాబా గుడిలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సాయిబాబాకు ప్రార్థన నిర్వహించడం జరిగిందన్నారు.

మా తీరు ఇంతే..!

- -మేము మారము
- -సమాధానాలు వినం
- -సభ్యుల మొండి వాదన
- -సిగ్గుందా అంటూ వ్యాఖ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పురపాలిక పరిధిలో మొండి బకాయి పన్నుల వసూళ్ల అంశంలో శనివారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు అధికారుల తీరును నిరసిస్తూ హంగామా చేశారు. ఈ అంశంలో ఆ సభ్యుల వితండవాదన కనిపించింది. గత కొన్ని రోజులుగా పురపాలిక సిబ్బంది అక్రమ కుళాయి కనెక్షన్ల తొలగింపు, మొండి బకాయి పన్ను వసూళ్లపై కఠినంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేటి సమావేశంలో ఇరువురు సభ్యులు వాదనకు దిగగా కమీషనర్ శేషఫణి వివరణ ఇచ్చేందుకు పలు దఫాలు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదు. పురపాలికలో ప్రతి పని సభ్యులకు తెలపాల్సిన అవసరం లేదని నియమనిబంధనల మేరకు ప్రభుత్వ ఆదేశానుసారం తాము వ్యవహరిస్తామని కమీషనర్ తేల్చిచెప్పారు. వీధి దీపాల అంశంలో ఓ సభ్యుడు మాట్లాడుతూ అధికారులకు సిగ్గులేదంటూ చేసిన వ్యాఖ్యపై మున్సిపల్ ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తంచేయగా చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి జోక్యం చేసుకొని అధికారులను అలా మాట్లాడడం తగదంటూ వారించారు. దీంతో సదరు సభ్యుడు వెంటనే క్షమాపణ చెబుతున్నట్లు ప్రకటించాడు. మరో సభ్యుడు మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు 20 దఫాలు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు స్పందించేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తాను మోకాళ్లపై నడుస్తూ నిరసన తెలుపుతానని దీంతో అధికారులకు సిగ్గు వస్తుందంటూ వ్యాఖ్యానించారు. దీంతో స్పందించిన కమీషనర్ శేషఫణి మాట్లాడుతూ సదరు వార్డు పరిధిలో ఆర్థికంతో కూడిన పనులు కొన్ని ఆలస్యం అవుతున్నప్పటికీ చాలా పనులు ఇప్పటికే పూర్తి చేశామని గుర్తుచేశారు. మేనేజర్ పుల్లయ్య మైకు తీసుకొని అధికారులకు సిగ్గు వస్తుందంటూ మాట్లాడడం భావ్యం కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సదరు కౌన్సిలర్ సభ నుండి బయటకు వెళ్లిపోయారు. ఈయనను మరో సభ్యుడు అనుసరించారు. ఇక్కడితో సమావేశం ముగిసింది. మొత్తంగా సమావేశం పలువురు సభ్యుల అడ్డగోలు వాదనలతో కమీషనర్ శేషఫణి జవాబులకు సమయం ఇవ్వకుండా సాగిందని చెప్పవచ్చు. ఆ సభ్యులు మాట్లాడుతున్న సమయంలో సభలో నవ్వులే నవ్వులు మినహా సమావేశం ముఖ్య ఉద్దేశ్యాలు చర్చకు రాకపోవడం గమనార్హం. సభ్యులు ప్రశ్నలు సంధించాల్సిందే. అదే సమయంలో అధికారుల వివరణలు కూడా వినాల్సిన ఆవశ్యకత సభ్యులపై ఎంతో ఉంది. అలాకాకుండా అడ్డగోలు వాదనలు, అవగాహన రాహిత్యంతో మాట్లాడడం ద్వారా ప్రయోజనం లేకపోగా సభా సమయం వృధా అవుతుండడంతో పాటు ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవన్న నగ్నసత్యాన్ని ప్రతి సభ్యుడు తెలుసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తమ విధులు, బాధ్యతలు, ప్రభుత్వ నిబంధనలుపై కూడా అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత కూడా సభ్యులపై ఉంటుంది. సమావేశంలో వైస్ చైర్మన్ చంద్రకళతో పాటు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

24న శ్రీ మాతా గోవింద మాంబ ఆరాధన మహోత్సవం

విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో చీర సారె సమర్పణ



విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు ఈనెల 24న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ధర్మపత్ని శ్రీమాతా గోవింద మాంబ పరమేశ్వరి అమ్మవారి జీవ సమాధి నిష్ఠ వహించిన పవిత్ర సుదినం సందర్భంగా ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈనెల 24 సోమవారం సుప్రభాత సేవ, పంచామృత అభిషేకం, సహస్ర నామార్చన, మధ్యాహ్నం ద్వార పూజ, అన్నదానం కోలాటం,రాత్రికి క్రీ. శే. శ్రీమతి చెప్పలి సాదు సావిత్రమ్మ ఉభయకర్తలు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమం ఆధ్వర్యంలో, రాత్రికి శ్రీ గోవిందమాంబ గ్రామోత్సవము నిర్వహించనున్నారు. భక్తులందరూ విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షుడు రామస్వామి విలేకరులతో మాట్లాడుతూ మా విశ్వబ్రాహ్మణ, భక్తుల ఆధ్వర్యంలో విజయవాడ నుంచి సుమారు 200 మంది మహిళలతో అమ్మవారికి పట్టు చీర (సారె) మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో సోమల వారి పురవీధుల నుండి బ్రహ్మంగారిమఠం ఆలయంఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే పలు సంస్కృతిక కార్యక్ర మాలు ఉంటాయని తెలిపారు. కావున భక్తులు , మరియు విశ్వబ్రా హ్మణులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీయత్నం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని సుగాల తాండా సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు పంట పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫారాన్ని కింద వేసి చోరీయత్నానికి ప్రయత్నించారు. అయితే మధ్యాహ్న సమయంలో భోజనానికి వెళ్లిన రైతులు భోజనం చేసుకొని పంట పొలాల్లోకి రావడం గమనించిన గుర్తు తెలియని దొంగలు అక్కడ ఉన్న వైర్లను చోరీ చేసి వెళ్లినట్లుగా రైతు అంకాల్ నాయక్ తెలిపారు. సాగు కోసం పంట పొలం కొరకు బయట అప్పులు తెచ్చుకొని పొలాలకు పెట్టుబడి పెట్టుకొని రాత్రింబగళ్లు ఎండా, గాలికి పైరు పండించుకుంటుంటే గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫారాన్ని చోరీకి ప్రయత్నించి కింద వేసి కొంత ధ్వంసం చేయడం జరిగింది. గతంలో కూడా ట్రాన్స్‌ఫార్మర్ చోరీకి గురైందని అప్పుడు కూడా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేశామన్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లి యస్ఐ రవీంద్రబాబు హెచ్చరించారు.శనివారం నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల బెట్టింగులపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని లక్కిరెడ్డిపల్లి యస్ఐ రవీంద్రబాబు తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, రాయచోటి డిఎస్పి కృష్ణ మోహన్ ఆదేశాలతో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారాలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు వారు తెలిపారు.అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారని తెలిపారు.బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ప్రత్యేక బృందంతో పాటు తాను, తమ సిబ్బంది కూడా నిరంతరం కేఫ్, టీ పాయింట్లు, హోటల్స్‌లలో కూడా క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలిస్తామని తెలిపారు. తమ పిల్లల ప్రవర్తనపై, తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని సూచించారు.

అంగన్వాడీ కార్యకర్తలకు

పోషణ భి పడాయి భి శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల నందు లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భి పడాయి భి శిక్షణా కార్యక్రమమును ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నవ చేతన, ఆదర్శిలా విద్యా విధానం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శారీరక అభివృద్ధి, మేధోభివృద్ధి, భాషాభివృద్ధి సామాజిక భావోద్వేగాభివృద్ధి, సాంస్కృతిక మరియు కళాత్మక అభివృద్ధి లాంటి 5 డొమైన్ల గురించి అంగన్వాడి కార్యకర్త లకు శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, సూపర్వైజర్లు దాద్ లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై ఎమ్మెల్యే ఆదికి చైర్మన్ కృతజ్ఞతలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో పలు రకాల అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరుకు స్థానిక ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి కృషి చేయడం పట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా సుమారు రూ.18కోట్ల మేర నిధుల మంజూరుకు ఎమ్మెల్యే ఆది కృషి చేయడంతో పాటు గండికోట నీటి పథకం పనుల పునరుద్ధరణకు వేగవంతంగా చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే ఆది పనితీరుకు నిదర్శనమని చైర్మన్ వ్యాఖ్యానించారు. ఈ రూ.18కోట్ల వ్యయంతో పట్టణంలో రూ.4కోట్ల మేర పనులు కొనసాగుతున్నాయని అలాగే టిడ్కో గృహ సముదాయాల వద్ద రూ.8.14 కోట్లతో మౌలిక వసతుల కల్పన, రూ.2.5 కోట్లతో ఎన్టీఆర్ కాలనీలో అభివృద్ధి పనులు సాధ్యమవుతుండగా మరో రూ.3కోట్లు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని ఈ మొత్తాన్ని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరుగుతుందని చైర్మన్ వివరించారు. ఎమ్మెల్యే ఆదికి చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వేసవి తాపంతో జనం బేజారు
స్విమ్మింగ్ ఫూల్‌ను ఆశ్రయిస్తున్న యువత

విశాలాంధ్ర-గాలివీడు: వేసవి ఆరంభంలోనే ఎండలు మండిపోతున్నాయి. వారం రోజుల నుంచి పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం బేజారవుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు వివిధ మార్గాలను ఎంచుకుంటున్నారు. చల్లని పానియాలు తాగడంతో పాటు స్విమ్మింగ్ చేసేందుకు ఆసక్తిచూపుతున్నారు. పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు కొనసాగుతుండటంతో చిన్నా పెద్దా తేడా లేకుండా స్విమ్మింగ్ ఫూల్ బాట పడుతున్నారు. వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటిపోవడంతో స్విమ్మింగ్ ఫూల్‌లను ఆశ్రయిస్తున్నారు. మండలకేంద్రంలోని గ్రామ శివారులో గల కుశావతి నదీ (చిన్నేరు) తీరాన స్విమ్మింగ్ ఫూల్ కళకళలాడుతోంది. గాలివీడు, వెలిగల్లు, ఇతర గ్రామాల నుండి ప్రజలు స్విమ్మింగ్ ఫూల్‌కు చేరుకొని ఈత కొడుతూ సేదతీరుతున్నారు. స్విమ్మింగ్ ఫూల్ యజమాని అతి తక్కువలో రూ.50 చొప్పున ఫీజువసూలు చేస్తున్నారు. ఇదే మంచి అవకాశంగా భావించిన తల్లిదండ్రులు పిల్లలకు ఈత నేర్పిస్తున్నారు.

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండలంలోని పలుగురాళ్ల పల్లె ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించడం జరిగిందని పలుగురాళ్లపల్లె ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్య అధికారాలు ఝాన్సీ పేర్కొన్నారు. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పోరుమామిళ్ల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నందు విధులు నిర్వహిస్తున్న దంత వైద్యులు డాక్టర్ సబిత శనివారం విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు దంత సమస్యలు తలెత్తకుండా రోజుకు రెండు దఫాలుగా దంతాలను బ్రెష్ చేసుకోవాలన్నారు. అనంతరం నోటి పరిశుభ్రత గురించి విద్యార్థిని, విద్యార్థు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వై.వెంకటసుబ్బమ్మ, ఏఎన్ఎం, సూపర్‌వైజర్, ఆశ కార్యకర్తలు పలువురు ఉచిత దంత వైద్య శిబిరంలో పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను ఉల్లంగిస్తే చర్యలు:ఎస్సై

విశాలాంధ్ర-గాలివీడు: రోడ్డు భద్రత నియమాలను ఉల్లంగిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామకృష్ణ తెలిపారు. శనివారం మండలకేంద్రంలోని స్థానిక పశు వుల సంత మైదానంలో ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, రేడియం స్టిక్కర్లు వాడటం, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. డ్రైవర్లు లైసెన్సులు కలిగి ఉండడంతోపాటు, వాహన రికార్డులు కలిగిఉండాలన్నారు. ట్రాలీలకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను అతికించుకోవాలన్నారు.

నీటిని పొదుపు చేయడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర-పులివెందుల: నీటిని పొదుపు చేయడం మనందరి బాధ్యతని విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ్ అన్నారు. పట్టణ పరిధిలోని ఫుడ్ టెక్నాలజీ కళాశాలలో శనివారం ప్రపంచ జల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరికి నీరు చాలా విలువైనదని తెలిపి, పర్యావరణం చక్కగా ఉండటానికి, వ్యవసాయానికి, పారిశ్రామిక కార్యకలాపాలకు, ఆహార ఉత్పత్తుల రంగానికి ఈ నీరు చాలా అవసరమని అన్నారు. మానవ ఆరోగ్యం, పారిశుధ్యానికి నీరు ఎంతో అవసరమని, నీటి వనరులను వృధా కాకుండా చూసుకోవాలని లేకపోతే నీరు ప్రాథమిక అవసరం అయినప్పటికీ భవిష్యత్తులో స్వచ్ఛమైన సురక్షితమైన నీరు సులువుగా దొరకటం ప్రశ్నార్థకమవుతుందని పేర్కొన్నారు. ఆహార ఉత్పత్తుల రంగాలలో నీరు వృధా కాకుండా తగినంత నీరు వాడుకోవటంలో ఫుడ్ టెక్నాలజిస్టులు పాత్ర కీలకం అని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకుడు డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మనం ఉచితంగా సహజ సిద్ధంగా దొరికే నీటిని వృధా చేయటం ఆపాలని, మనమందరం నీటి పొదుపు అలవాట్లను అలవర్చుకోవాలని, దైనందిన జీవితంలో నీటిని వృధా కాకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాల విద్యార్థినులు సుప్రియ, జ్యోతిర్మయి, మహాలక్ష్మి, భవాని, సంయుక్త, దివ్య ఈ 2025వ సంవత్సరం ప్రపంచ నీటి దినోత్సవం థీమ్ 'గ్లేసియర్ పరిరక్షణ' గురించి కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా 'నీటిని సంరక్షించుకోవడం' అనే అంశం మీద కార్యక్రమంలో అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు అసోసియేట్ డీన్ డాక్టర్ మాధవ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత, అరుణ, డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్లయాష్ బూడిదపై ఎస్ఐకు ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం (ఆర్టీపీపీ) నుండి ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్న ఫ్లయాష్ బూడిద కారణంగా రోగాల బారిన పడుతున్నామని సమీప గ్రామాల ప్రజలు ఆర్టీపీపీ ఎస్ఐ తిమోతికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ప్రతి రోజు వందల సంఖ్యలోట్రాక్టర్లు, టిప్పర్లు, ట్యాంకర్ల ద్వారా ఫ్లయాష్ రవాణా జరుగుతోందని ఫ్లయాష్‌ను తరలించే వాహనాలు తడి బూడిదను తీసుకెళుతూ రోడ్లపై కుప్పలు తెప్పలుగా బూడిదను విదిలిస్తూ వెళుతున్నాయని పేర్కొన్నారు. కొద్దిసేపటికే అది ఆరిన పిదప గాలి వీచిన సమయంతో పాటు వాహనాలు వెళ్లే క్రమంలో వెదజల్లుతోందని గుర్తుచేశారు. ముఖ్యంగా ప్రజలు శ్వాసకోస, చర్మవ్యాధులు, నేత్రసంబందిత వ్యాధులకు గురవుతున్నారని ఆ వినతిపత్రంలో వివరించారు. ఆర్టీపీపీలోని ఫ్లయాష్ ప్లాంటు వద్ద తొలుత నీటిలోని బూడిదను పక్కకు చేర్చి ఆరిన పిదప రవాణా చేయాల్సి ఉన్నప్పటికీ దీనికి ఉన్న డిమాండ్ మేరకు నీటితో కూడిన బూడిదనే రవాణా చేయడం పరిపాటిగా మారిందని ప్రజలు వివరించారు. స్పందించిన ఎస్ఐ తిమోతి వాహన యజమానులు, డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రజలు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆధ్వర్యంలో "బెట్టింగ్ యాప్స్ అప్రమత్తత" పోస్టర్ విడుదల చేయబడింది. "బెట్టింగ్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండండి", "ఆనందాన్ని అనుభవించండి.. కానీ బెట్టింగ్ యాప్స్ వైపు వెళ్లొద్దు", "మొదట లాభాలు చూపించి, చివరికి దోచుకుంటాయి", "ఆనందంగా మొదలై.. అలవాటుగా మారుతుంది"లి వంటి సందేశాలతో కూడిన ఈ పోస్టర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గౌస్ పీర్ సేన (రిజిస్టర్ నం. 256/2024) అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ పీ.అలి ఖాన్, పీసీసీ డెలిగేట్ పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి, క్రైస్తవ మైనారిటీ జిల్లా అధ్యక్షురాలు పీ.డి. సంజయ్ కాంత్, అబ్దుల్ సత్తార్, హరి ప్రసాద్, రఫిక్ ఖాన్, సుబ్రహ్మణ్యం శర్మ, కదిరి ప్రసాద్ గౌడ్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో విజృంభిస్తున్న దోమలు
కాల్వల్లో మురుగు నీరు ముందుకు కదలని దుస్థితి
రోగాల బారిన పడుతున్న పట్టణ ప్రజలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : సాయంత్రం అయిందంటే చాలు జమ్మలమడుగు పట్టణంలో ప్రజలు బయట నిలుచుకునేందుకు భయబ్రాంతులకు గురవుతున్నారు. దీనికి కారణం లేకపోలేదు. ఎందుకంటే కారు మబ్బులు కమ్ముకుంటే పట్టణ ప్రజల పై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. ఒక మనిషిని ఒకేసారి వేలాదిగా దోమలు చుట్టుముట్టి రక్తం పిలుస్తున్నాయి. దోమలే కదా అని లైట్ గా తీసుకుంటే ఆసుపత్రిలో పాలు అయ్యి ఆర్థికంగా జేబుకు చిల్లు పడాల్సిందే. జమ్మలమడుగు మున్సిపల్ అధికారులు దోమలే కదా అని లైట్ గా తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దోమ కాటు వలన ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. డెంగు,మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్లు లాంటి విషజ్వరాలు బారిన ప్రజలు పడుతున్నారు. చిన్న,పెద్ద, ముసలి,ముతక అనే తేడా లేకుండా దోమలు రక్తాన్ని పీలుస్తున్నాయి. దోమల నియంత్రణకు ప్రజలు అనేక మార్గాలను అన్వేషిస్తున్నారు. అందులో భాగంగా ప్రజలకు ఎంతో ప్రమాదకరమైన కెమికల్స్ ను దోమల నియంత్రణకు వాడుతున్నారు. అవి ప్రజలకు ఎంతో హానికరమని నిపుణులు చెబుతున్నప్పటికీ విధి లేని పరిస్థితులలో వాటిని వినియోగిస్తున్నట్లు ప్రజలు చెప్తున్నారు. వీటిని వినియోగించడం వలన పేద,మధ్యతరగతి ప్రజల పై ఆర్థిక భారం కూడా పడుతుంది.

దోమల నివారణ చర్యలు ఏవి

జమ్మలమడుగు మున్సిపల్ అధికారులు తక్షణం దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అందులో భాగంగా జమ్మలమడుగు పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతినిత్యం ఫాగింగ్, ఆయిల్ బాల్స్, రసాయనాలు పిచికారి తదితర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో నెలకు ఒకసారైనా మున్సిపల్ అధికారులు ఫాగింగ్, ఆయిల్ బాల్స్, రసాయనాలు పిచికారి తదితర చర్యలు తీసుకునే వారిని ప్రస్తుతం మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుపోవడం సరైనది కాదని ప్రజలు వాపోతున్నారు. ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి స్పందించి దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బద్వేల్ రూరల్ సీఐకి ప్రతిష్ఠాత్మక సేవా పతకం

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎం. నాగభూషణ్ ఈ ఏడాది తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు ప్రకటించిన ఉగాది పురస్కారములలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ మహోన్నత సేవా పతకమును ప్రకటించారు. ఈ సేవా పథకమును ఈ ఏడాది నవంబరు 1వ తేదీన అమరావతిలో జరిగే ఆంధ్ర రాష్ట్ర అవతరణ ఉత్సవములలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎం. నాగభూషణ్, ఇన్స్పెక్టర్ అందుకోనున్నారు. ఎం. నాగభూషణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖలో నిస్వార్థముగా చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయటం జరిగింది. గతంలో చిత్తూరు జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్, నంద్యాల జిల్లా ఆత్మకూరు రూరల్, కడప జిల్లా పులివెందుల అర్బన్, మైదుకూరు రూరల్, కడప తాలూకా యుపీఎస్, ఇంటలిజెన్స్, ఆర్ఎస్ టాస్క్ ఫోర్సులలో సమర్థవంతంగా పనిచేసి అనేక రివార్డులు,అవార్డులు పొందారు. ప్రస్తుతం బద్వేల్ రూరల్ సర్కిల్ నందు డ్యూటీ చేయుచున్నారు. ఎం.నాగభూషణ్‌కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసు మహోన్నత సేవా పథకం రావడము పట్ల మైదుకూరు డిఎస్పీ. జి. రాజేంద్ర ప్రసాద్ అభినందనలు తెలిపారు.

కూటమిలో చేరనున్న ఎంపిపి దంపతులు

విశాలాంధ్ర-మైలవరం : మండల ఎంపిపి దంపతులు చేరెడ్డి సావిత్రి మరియు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డిలు వైకాపా కు రాజీనామా చేసి కూటమి లో చేరనున్నట్లు సమాచారం. గతంలో అధికారంలో వున్నప్పటికి ఎంపిపి కీ ఇవ్వాల్సిన గౌరవం కూడా ఇవ్వకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ఎంపిపి అయినప్పటికీ తనకు సమాచారం ఇవ్వకుండా తన బంధువులకు పనులు అప్పగించడం పై ఎంపీ అవినాష్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఎంపిపి ఎన్నికలలో తన సొంత నిధులను పార్టీ కోసం ఖర్చు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మరడంతో అభివృద్ధి పనులలో వేగం తగ్గడంతో అభివృద్ధి కావాలంటే ప్రభుత్వం లో చేరడం మంచిదని చెన్నకేశవ రెడ్డి అనుచరుల ఒత్తిడి మేరకు కూటమిలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికి చర్చలు పూర్తి అయ్యాయని ఉగాది పండుగలోపు కూటమి కండువా కప్పుకోవడం ఖాయం అని చేరెడ్డి అనుచరులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఎంపిపి దంపతులు కూటమిలో చేరితే వైకాపా కు తీరని నష్టం అని పలువురు భావిస్తున్నారు.

బిజెపి ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేటలోని తన స్వగృహంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బిజెపి జాతీయ పార్టీ ఆదేశాల మేరకు బీహార్ నుండి వలస కార్మికులుగా వచ్చి రాజంపేటలో పనిచేస్తున్న కంచ్ బిహారి, హరి ఓం కుమార్ బీర్బల్ వారికి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రం జ్ఞానం, సంప్రదాయం మరియు సాంస్కృతిక వారసత్వానికి నిలయమైన బీహార్ ఎల్లప్పుడూ దేశానికి నాయకత్వం మరియు కొత్త శక్తిని అందించిందన్నారు. చరిత్ర యొక్క అద్భుతమైన అధ్యాయాల నుండి ఆధునిక భారతదేశం సృష్టి వరకు, బీహార్ ప్రతి రంగంలోనూ తన చెరగని ముద్రను వేసిందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం బీహార్‌ను పురోగతి, శ్రేయస్సు మరియు స్వావలంబన యొక్క కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి కట్టుబడి ఉన్నారు. బీహార్ రాష్ట్ర ప్రజలకు ఆనందం, శాంతి మరియు పురోగతిని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో తెలుగుదేశం కార్యకర్త మృతి

విశాలాంధ్ర-రామసముద్రం : మండలంలోని మాలెత్తం పంచాయతీ మూగ ఎర్ర పల్లి గ్రామానికి చెందిన లేట్ అక్కులప్ప కుమారుడు రెడ్డప్ప (50) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం మదనపల్లిలోని ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ గుండెపోటుతో మృతి చెందినట్లు చెప్పారు. ఇతనికి భార్య బుజ్జమ్మ కుమార్తెలు లావణ్య వాణి ఉన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌనివారి విజయ్ కుమార్ గౌడ్ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణరెడ్డి సుధాకర్ రెడ్డి రూపేష్ రెడ్డి ప్రశాంత్ రెడ్డిలు మృతుని కుటుంబానికి సానుభూతి తెలియపరిచారు నిజాయితీగల కార్యకర్తను పార్టీ కోల్పోయిందని తెలిపారు రెడ్డప్ప మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

భూగర్భ జలాలను పెంపొందించేందుకే నీటి కుంటలు

ఊటుకూరులో నీటి కుంటకు భూమి పూజ చేసిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు

విశాలాంధ్ర -రాజంపేట: భూగర్భ జలాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా నీటి కుంటల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం రాజంపేట మండల కేంద్రంలోని ఊటుకూరు గ్రామపంచాయతీ నందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు రాయపరాజు పెంచల్ రాజు పొలంలో నీటి కుంటల నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి,సాగునీటి ఎద్దడి నివారణ కోసం చేపట్టిన సేద్యపు కుంటలు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులకు సూచించారు. అదేవిధంగా వ్యవసాయ అవసరాలకు, నీటి కుంటలను ఉపయోగించుకుంటూనే వీటిలో చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సొలయ్య, మీనా కుమారి, శోభ, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ ,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,సర్పంచ్ ఈశ్వర్, మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పార్లమెంట్ కార్యదర్శి కొండా శ్రీనివాసులు,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్,తెలుగు యూత్ పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,సింగన పరశు రాం నాయుడు, సూర్యనారాయణ రాజు,వార్డు మెంబర్ శేఖర్ రాజు, బాలరాజు సుబ్బరామ రాజు,శకునాల సుందర్ రాజు, చెంగల్ రాజు, సాంబారు లక్ష్మీనారాయణ, సాలవ కొండయ్య రాజు,లక్ష్మీపతి రాజు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కోవరంగుట్టపల్లిలో ముందస్తు ఉగాది సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండలం కోవరంగుట్టపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు కలిసి పాఠశాల వార్షికోత్సవం అలాగే ఉగాది పండగ సంబరాలను (నూతన తెలుగు సంవత్సరాది (విశ్వావసు నామ సంవత్సరం) ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకర్షణీయంగా నిలిచాయి. మామిడి తోరణాలు, కొబ్బరాకులు, అరటిపిలకలతో పాఠశాలను అందంగా అలంకరించారు. తరువాత ప్రధానోపాధ్యా యులు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, ప్రశాంతి, లక్ష్మి గౌరి, అంజలి, మారుతీలు పాఠశాల విద్యార్థుల చేత గణపతి, కలశ, సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించిన తర్వాత విద్యార్థులందరికి ఉగాది పండగ ప్రాశస్త్యాన్ని వివరించారు. ప్రతి సంవత్సరం చైత్రమాసం శుక్లపక్షం పాడ్యమి తిథి నాడు నూతన తెలుగు సంవత్సరం ప్రారంభం అవుతుంది అని ఆరోజున ఉగాది పర్వదినం జరుపుకొంటారని తెలిపారు. ఉగాది అంటేనే ఆనందం, ఆశ, కొత్త ప్రారంభాల పండగ అని ఈ ఏడాది మార్చి 30 వతేదిన ఉగాది పండగ జరుపుకోనున్నారని తెలియజే శారు. అనంతరం ఉగాది పచ్చడి ప్రాసస్త్యాన్నివివరిస్తూ ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు (తీపు, పులుపు,వగరు, ఉప్పు, కారం, చేదు)మన జీవితం లోని సుఖదుఖాలను, మంచిచెడులను సమానం గా స్వీకరించాలని గుర్తు చేస్తాయని వివరించారు. షడ్రుచుల సమ్మేళనం అయిన ఉగాది పచ్చడి ని తయారు చేసి విద్యార్థులకు అందజేశారు. ఆ తర్వాత అంగడి నాగేంద్ర సౌజన్యంతో పాఠశాల లోని విద్యార్థుల్లో ఈ ఏడాది జరిగిన పరీక్షల్లో ప్రతి తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకొన్న నలుగురికి బహుమతులను,మిగతా విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు రామసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు అంగడి నాగేంద్ర, ప్రశాంతి, లక్ష్మిగౌరీ, అంజలి, మారుతి,పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు శ శివకుమార్, పావని, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ సురేంద్రనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

తాగునీటి సమస్యను పరిష్కరించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె పంచాయతీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆయన శనివారం తహశీల్దార్ హరినాథరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లి మేజర్ గ్రామ పంచాయతీలో దాదాపు 40 వేల జనాభా ఉందన్నారు. ఎండాకాలం ప్రారంభంలోనే త్రాగునీటి సమస్య ఉత్పన్నం కావడం దురదృష్టమన్నారు. ఇప్పటికే కొన్ని బోర్లు ఎండిపోయాయని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో మరిన్ని బోర్లు ఎండిపోవడం ఖాయంగా కనిపిస్తోందన్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు పక్కనే పాపాఘ్ని నదీ వున్నప్పటికీ వేంపల్లి ప్రజలు దాహార్తికి గురికావడం శోచనీయమన్నారు. అక్రమ ఆక్రమణల కారణంగా పాపాఘ్ని నదీ విస్తీర్ణం కుంచించుకు పోయిందన్నారు. నదీ గర్భం లో అనేక అడుగుల లోతున ఇసుక అక్రమ తవ్వకాలు జరిగాయని, నదీ గర్భం నుండే చుట్టు ప్రక్కల పల్లెలకు త్రాగునీటి సరఫరా అవుతుందన్నారు. ఈ కారణాలవలన,అనావృష్టి వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు ఎండిపోయాయని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వెలిగల్లు రిజర్వాయర్ నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని,అక్రమ ఇసుక త్రవ్వకాలును,నదీ ఆక్రమణలను అరికట్టాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండలశాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేముల, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్, రామాంజనేయరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు, వినయ్, రవి, బద్రి, వేమా రాజా, వేమయ్య, సాయి, విజయ్, చందు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

- గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

విశాలాంధ్ర-రాయచోటి/లక్కిరెడ్డిపల్లి: లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో కానిస్టేబుల్ బొమ్మన బోయిన ముకుందర (41) గుండెపోటుతో మృతి చెందడంతో శనివారం పోలీసు లాంఛనాలతో వీరబల్లె మండలం ఆమూరువాండ్లపల్లెలో అంత్యక్రియలు నిర్వహించారు. కానిస్టేబుల్ మృతి పట్ల జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు కానిస్టేబుల్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది అకాలమరణం పొందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. లక్కిరెడ్డిపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ.కొండారెడ్డి, ఎస్ఐ డి.రవీంద్రబాబుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీసు లాంఛనాలతో, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరపగా, అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. శోక సంద్రంలో ఉన్న ముకుందర కుటుంబ సభ్యులను పరామర్శించి పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలిపారు. మృతునికి భార్య, ఒక బాబు, ఒక పాప ఉన్నారు. ముకుందర అంత్యక్రియల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితులు, గ్రామ ప్రజలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోషణతో కూడిన విద్యనందించాలి

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నారులకు సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు ప్రాథమిక విద్యను కూడా నేర్పే కేంద్రాలుగా అంగన్వాడీ సెంటర్లను తీర్చిదిద్దడమే పోషణ్ బి, పడాయి-బి ముఖ్య ఉద్దేశమని సూపర్వైజర్లు నాగమణి, సుగుణమ్మ, జ్యోతి, శివసుబ్బమ్మలు అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం గొర్లముదీవీడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సుమారు 90 మంది అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ, పడాయి భీ కార్యక్రమంపై మూడు రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చిన్నారికి ప్రతిరోజూ కనీసం రెండు గంటల అధిక నాణ్యత గల ప్రీ స్కూల్ బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం బాల్య సంరక్షణ, విద్యపై దృష్టి సారించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పునాది వేయడానికి సహాయపడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో శిశువులకు ప్రాథమిక విద్య మాతృభాషలో బోధించేలా దృశ్య, శ్రవణ విధానంలో జరిగే ఈ మూడు రోజుల శిక్షణ తరగతులను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలకు విద్యతో పాటు ఆట, పాటలు కూడా నేర్పించాలని సూచించారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి మూడేళ్ల వరకు సమగ్ర అభివృద్ధి చెందాలంటే, ఏం చేయాలి, ఏ డెవలప్మెంట్ అంశాలు సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తాయన్న అంశాలు వివరించామన్నారు. శిక్షణ అంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని, క్షేత్రస్థాయిలో వీటిని అమలు చేసి పిల్లల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- కలికిరి: కలికిరి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలికిరి ఇందిరమ్మ కాలనీలోని ధరణి హోటల్ దగ్గర శనివారం మజ్జిగ ,చలివేంద్రం ను ఏర్పాటు చేశారు, ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కవి రచయిత వేంపల్లి అబ్దుల్ ఖాదర్ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు, రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. రహదారిలో తిరుమలకు వెళ్లే భక్తులు పాదచారులు స్థానికులు వేసవి తాపానికి పడుతున్న ఇబ్బందులను గమనించి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఈ మజ్జిగ చలివేంద్రం మూడు నెలల పాటు కొనసాగనించనున్నట్లు తెలిపారు. కవి రచయిత వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ నేడు రెడ్డి సంక్షేమ సంఘం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటుతో బృహత్కార్యాన్ని ఏర్పాటు చేశారని ఇటువంటి సమాజ సేవ కార్యక్రమాలకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు లాయర్ రాంప్రసాద్ రెడ్డి, మాన్యం రాజారెడ్డి, తాటిరెడ్డి, ఎన్ సత్యనారాయణరెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఎంఎ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు ఎన్సీసివిభాగము వారు ప్రపంచ జల దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ఎన్‌సిసి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్ కార్యక్ర మంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే ప్రపంచ జల దినోత్సవం, మంచినీటి ప్రాముఖ్యతను గుర్తించడానికి ఒక సందర్భం అని అన్నారు. ఈ దినం మనకు నీటి యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుందని, రుతుపవనాల ప్రభావం తగ్గిపోవడం, భూగర్భ జలాలు ఎండిపోవడంతో నీటి సంక్షోభం ఏర్పడింది అని అన్నారు. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే, ఉన్న నీటిని వృథాగా నేల పాలు చేస్తున్నాం. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి తాగడానికి వీల్లేని విధంగా తయారుచేస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరికి నీటిపై అవగాహన కల్పించాలని నీటిని కాపాడాలని, ప్రతి నీటి బొట్టు విలువైందనే విషయాన్ని తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎన్సీసి క్యాడెట్స్ పాల్గొన్నారు. సేవ్ వాటర్‌పై క్యాడెట్స్ వేసిన చిత్రలేఖనాలను కార్యక్రమంలో ప్రదర్శించారు

షిరిడీ సాయినాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

-మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: షిరిడీ సాయిబాబా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం ఎస్ఎన్ కాలనీలోని శ్రీ షిరిడి సాయి ఆలయ 25వ వార్షికోత్సవ పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. శోభాయమానంగా షిరిడీ సాయి ఆలయ వార్షికోత్సవ పూజలు జరుగుచుండడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన హోమాలలో పాల్గొని షిరిడీ సాయినాథ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో హోమాలు, పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. షిరిడీ సాయినాథుని ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని, వర్షాలు సంవృద్ధిగా కురవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డా బయారెడ్డి, కమిటీ సభ్యులు, లయన్ నాగేశ్వర్ రావు, సూరం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే మదనపల్లె జిల్లా సాకారమౌతుంది :ఎమ్మెల్యే షాజహాన్ బాషా

ఐటీ హబ్ ఏర్పాటు కు వంద ఎకరాలు సేకరణ - రూ.12 కోట్లతో సిసి రోడ్లు పూర్తి - డీకేటి భూముల సంరక్షణకు టాస్క్ ఫోర్స్

విశాలాంధ్ర-మదనపల్లె: త్వరలోనే మదనపల్లె ప్రజల ఆకాంక్ష నెరవేరుతూ మదనపల్లె జిల్లా సాకారమౌతుందని ఎమ్మెల్యే షాజహాన్ బాష స్పష్టం చేశారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 26రోజుల పాటు జరిగిన శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, విద్య, ముస్లిం మైనార్టీల సమస్యల పైన సమగ్రంగా మాట్లాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి, స్పీకర్ తమకు అవకాశం కల్పించారన్నారు. మదనపల్లె నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పూర్తి బాధ్యతతో పని చేస్తున్నా మన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా రోడ్ల విస్తరణ చేయాలని ముఖ్యమంత్రిని కోరామన్నారు. స్విమ్స్, రుయా తర్వాత మదనపల్లె సర్వజన బోధన ఆసుపత్రికే రోగుల తాకిడి ఎక్కువగా ఉన్నందున మెరుగైన వైద్యం అందేలా ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. దేశానికి జాతీయగీతాన్ని అందించడమే కాకుండా లక్షలాది మందిని విద్యావంతులుగా తీర్చి దిద్దిన దివ్యజ్ఞాన కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. నియోజకవర్గంలో నిమ్మనపల్లి - రామసముద్రం మండలాలకు రోడ్ల విస్తరణ, టొమోటో ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు, మదనపల్లె పరిసరాల్లో వంద ఎకరాల్లో ఐటి హబ్ ఏర్పాటుకు భూమిని సేకరించి ఎం ఎస్ ఎం ఈ క్రింద అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణం, పరిసరాల్లో డికెటి భూములు కాపాడేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరామన్నారు. కోళ్లబైలు కాలనీలో సుమారు 5 వేల కుటుంబాలు నివాసం ముంటున్నారని, వారికి రోడ్లు, తాగునీరు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. మైనార్టీల వక్ఫ్ ఆస్తులను, ఎండో మెంట్ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరుగు తుందని హెచ్చరించారు. మునిసిపాలిటీలో ఈ నెలాఖరుకు సి ఎఫ్ ఎం ఎస్ కు ప్రభుత్వం స్వస్తి పలుకుతోందని వివరించారు.కూటమి ప్రభుత్వంలో మదనపల్లెకు మహర్దశ వస్తుందని, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని స్పష్టం చేశారు. రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్ జె వెంకటేష్, టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెండ్ల విద్యాసాగర్, టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, బాలు స్వాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రెండు కళ్ళుగా ముందుకు తీసుకెళ్తోందని స్పష్టం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా సూపర్ సిక్స్ పథకాలను విడతల వారీగా అమలు చేస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చుతోందన్నారు. మే మాసంలో తల్లికి వందనంతో పాటు రైతు భరోసా నిధులు అర్హుల ఖాతాల్లో జమ చేయడంతో పాటు జిల్లాల పరిధిలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిటియం మాజీ సర్పంచ్ రెడ్డి రాంప్రసాద్, టిడిపి నాయకులు ముసలికుంట నాగయ్య, బొమ్మిశెట్టి పురుషోత్తం, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, డాన్స్ రెడ్డన్న, బిల్డర్ రామకృష్ణ, లక్ష్మన్న, శ్రీనివాసులు నాయుడు, ప్రభాకర్, బాబు నాయుడు, పూల మురళి, టిఎన్టియుసి ఖాసీం, చెంద్రాయుడు, బెల్లె రెడ్డిప్రసాద్, దుబ్బిగాళ్ల భాస్కర్, జంగాల వెంకటరమణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహణ

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వర్షపు నీటిని భద్రపరచడం, ఇంకుడు గుంతల నిర్మాణం, తక్కువ నీటి వినియోగంతో సాగు చేసుకునే పద్ధతులు, పునరుత్పాదక ఇంధన వినియోగం, గ్రీన్ టెక్నాలజీ ఉపయోగించడం వంటి చర్యల ద్వారా భూమి, వాయు, జల కాలుష్యాలను తగ్గించవచ్చని ఆయన తెలిపారు. ఎన్ఎస్ఎస్ అధికారి కే.రెడ్డయ్య మాట్లాడుతూ ప్రభుత్వం, పరిశ్రమలు, శాస్త్రవేత్తలు, సామాజిక సంస్థలు కలిసి సమాలోచనలతో పనిచేస్తే భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా చూడవచ్చని పేర్కొన్నారు. కళాశాల ఎంబీఏ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మాట్లాడుతూ చిన్న నీటి బిందువుల కలయిక సముద్రం అవుతుందని, కనుక నీటి ప్రతి తుంపరను జాగ్రత్తగా వినియోగించడం అత్యంత ముఖ్యమని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీటి పొదుపు, అవశ్యకతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, కెమిస్ట్రీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవికి నివాళి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి దళితవాడకు చెందిన టిడిపి నాయకుడు కలమల్ల గిరి తల్లి లక్ష్మీదేవి మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ సింగారెడ్డి రామ మునిరెడ్డి, మండల టిడిపి ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, అలిరెడ్డిపల్లె టిడిపి నాయకుడు ఏమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, వేమకుమార్, కొండయ్య, దళిత నాయకుడు ఈశ్వరయ్య శనివారం ఎస్సీ కాలనీ కి వెళ్లి లక్ష్మీదేవి మృతదేహానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు పార్టీ తరపున అండగా ఉంటామని హామీనిచ్చారు.

పొలంగట్టుకు నిప్పు - తప్పిన ముప్పు

విశాలాంధ్ర-లింగాల: లింగాల పంచాయతీ పరిధిలోని పెట్రోల్ బంకు సమీపంలో ఓ పొలంగట్టు వద్ద హఠాత్తుగా మంటలు వ్యాపించాయి. ఈ మంటలు మరింత వ్యాపించి ఎక్కడ అగ్ని ప్రమాదం జరుగుతుందోనని ఆ ప్రాంత ప్రజలు ఆందోళనకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన అక్కడి స్థానికులు వెంటనే అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించారు. ఇందుకు స్పందించిన అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను పూర్తిగా ఆర్పేయడంతో పెను ప్రమాదం తప్పింది. లేదంటే అక్కడి పెట్రోల్ బంకునకు మంటలు వ్యాపిస్తే మరింత ఘోర ప్రమాదం జరిగి ఉండేదని వారు భావించారు. అగ్నిప్రమాదం తప్పిపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే చర్యలు: ఎస్పై

విశాలాంధ్ర - సుండుపల్లె : నేటి నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల బెట్టింగ్‌లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని సుండుపల్లె ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. సుండుపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారాలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు తెలిపారు వారు అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారన్నారు.బెట్టింగులకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని తెలిపారు.. ప్రత్యేక బృందంతో పాటు తమ సిబ్బందిలు కూడా నిరంతరం కేఫ్,టీ పాయింట్లు హోటల్స్ లలో కూడా క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారికోసం పరిశీలిస్తామని తెలిపారు..తమ పిల్లల ప్రవర్తనపై తమ ఆర్థిక లావాదేవీలపై పెద్దలు గమనించాలని సూచించారు.

వికసిత్ భారత్

రాష్ట్ర స్థాయి పోటీలకు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు

విశాలాంధ్ర-వేంపల్లి: కడప జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కే యస్ ఆర్ యమ్ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 రిజనల్ స్థాయి పోటీలు జరిగాయి.. ఈ పోటీలకు కడప అన్నమయ్య జిల్లాల నుండి దాదాపు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. అయితే ట్రిబుల్ ఐటి జాతీయ సామజిక సేవ 6 వ సంఘం అధికారి డా. కోనప్ప, సహాయ ఆచార్యులు డా. కల్యాణ చక్రవర్తిల పర్యవేక్షణలో ట్రిబుల్ ఐటి విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనగా, ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న దస్తగిరి బాష జిల్లా స్థాయిలో తృతీయ బహుమతితో పాటు కంభగిరిస్వామి, హేమంత్ కృష్ణ, వెంకట సాయినాథ్ రెడ్డి కడప జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన 10 మంది విద్యార్థులలో 4 గురు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు ఎన్నికవ్వడం గర్వించదగ్గ విషయం. ఈ సందర్బంగా ట్రిబుల్ ఐటీ సంచాలకులు ప్రొఫెసర్ కుమారస్వామి గుప్త ఫోన్ ద్వారా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పరిపాలన అధికారి డా. రవికుమార్ రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని విద్యార్థులను సూచించారు అకడమీక్ డీన్ రమేష్ కైలాష్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

వైవియు వసతి గృహాల వీసీ తనిఖీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం వసతి గృహాలను ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శనివారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల డైనింగ్ హాల్, కిచెన్, ఆహార పదార్థాల తయారీని ప్రత్యక్షంగా పరిశీలించారు. భోజనం, కూరలు రుచికరంగా ఉన్నాయా లేదా అని విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు తయారుచేసిన భోజన పదార్థాలను ప్రిన్సిపల్ ఎస్ రఘునాథ్ రెడ్డితో కలిసి తిన్నారు. భోజనం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్ నిర్వహణ అత్యంత పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏవైనా అవసరాలు ఉంటే వాటిని సమకూరుస్తామని తెలిపారు. అలానే బియ్యము కందిపప్పు నూనె ఇతర వంటకు ఉపయోగించే సరుకుల స్టాక్ ను ప్రత్యక్షంగా గమనించారు. విద్యార్థుల నుంచి చిన్న విమర్శ కూడా రాకూడదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఆహార పదార్థాలు రుచికరంగా తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. వసతి గృహాల నిర్వహణ గురించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి వీసీ కి వివరించారు.

ఉద్యోగుల బకాయిలు చెల్లించినందులకు కృతజ్ఞతలు

ఏపియన్‌జివో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలను కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 1100 వందల కోట్ల రూపాయిలను గత జనవరిలో చెల్లించారు. నేటి నుంచి సుమారు 6200 కోట్ల రూపాయలు బకాయిలు జిపిఎఫ్, ఏపీ జియల్ ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తునందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ బకాయులు విడుదలకు కృషి చేసిన ఏపీ యన్ జి జి వో రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ విద్యాసాగర్ కు ధన్యవాదాలు తెలియ జేసిన జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, గత ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యయలకు, పెన్షనర్లకు దాదాపు 25 వేల కోట్లు బకాయలు ఉండడంతో, కూటమి ప్రభుత్వం దశలవారి గా ఇస్తునందులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ముఖ్యమంత్రి ఉద్యోగులకు ఐఆర్ 29 శాతం, డిఏ బకాయులు విడుదల చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు శ్రీనివాసులు, నిత్యపూజయ్య, సిటీ నాయకులు నాగార్జున, శ్రీనివాసన్,పద్మనాభం, రాయచోటి తాలూకా నాయకులు డి వెంకటేశ్వర్ రెడ్డి,సి శ్రీనివాసులు,ఆర్ జయచంద్ర, బి. దేవేంద్ర, పి రాజ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పెనగలూరు మండలం అనంతంపల్లి గ్రామంలోని కస్తూరి శ్రీదేవి నివాసానికి వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ రూ 44,448 రూపాయల చెక్ అందజేసి వారిలో వెలుగు నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు. ఆరోగ్య పరంగా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ఎస్ఐ బి రవిప్రకాష్ రెడ్డి పేరు, చంద్రశేఖర్ పక్కన హెడ్ కానిస్టేబుల్ ఎస్ కె వల్లీ తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, జనసేనపార్టీ నాయకులు పిసిఎన్ బ్రదర్స్ పగడాల వెంకటేష్, చంద్రశేఖర్, స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాభివృద్ధిలో మీ వంతు పాత్ర కీలకం

విశాలాంధ్ర-కడప వైవీయూ : విశ్వవిద్యాలయ అభివృద్ధిలో బోధ నేతర సిబ్బంది పాత్ర కీలకమని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. నూతన ఉపకులపతిని ఆయన చాంబర్లో నాన్-టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లం రాజశేఖర్ రెడ్డి , సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఉప కులపతిని కలిసిన వారిలో నవీను, శివ ప్రసాద్, రామసుబ్బయ్య, మల్లేశ్వర్ రెడ్డి, వాసు, అశోక్ రెడ్డి, రేణు, త్యాగరాజు మహబూబ్ బాషా రమణారెడ్డి శివారెడ్డి మహేష్ సుబ్బరాయుడు రాజశేఖర్ రమణ హరికృష్ణ తదితరులు ఉన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, వై. వి.యు. పూర్వ పాలకమండలి సభ్యులు ఎస్ గోవర్ధన్ రెడ్డి కలిశారు. శాలువాతో సత్కరించారు. 9 ఏళ్ల పాటు తాను ఎస్వీయూ వైవియు విశ్వవిద్యాలయాలకు పాలక మండల సభ్యులుగా అభివృద్ధికి కృషి చేశానని తెలిపారు. మీ ఆధ్వర్యంలో విశ్వ విద్యాలయం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

మంచూరుకు వరించనున్న డిసిసిబి ఛైర్మన్ పదవి

టిడిపి అధిష్టానం సానుకూలం

విశాలాంధ్ర- అట్లూరు: టీటీడీ బోర్డు మెంబర్ ఆశించి, భంగపడిన బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డికి త్వరలో డిసిసిబి (జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్) ఛైర్మన్ పదవి వరించనున్నట్లు విశ్వసనీయ వర్గాల నుండి అందుతున్న సమాచారం. మంచూరు సూర్యనారాయణ రెడ్డి గత 33 సంవత్సరాలు నుండి పార్టీలో ఉంటూ పార్టీకి సేవ చేశారు. కూటమి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టీటీడీ బోర్డు మెంబర్, కానీ ఏదైనా రాష్ట్రంలో ఛైర్మన్ పదవి ఆశించారు. కానీ దక్కలేదు ఇటీవల నామినేటెడ్ పదవులు భర్తీ అయినా ఆ పదవుల జాబితాలో మంచూరు సూర్యనారాయణ రెడ్డికి దక్కలేదు. దీంతో నామినేటెడ్ పదవుల పై మంచూరు సూర్యనారాయణ రెడ్డిలో ఆశలు సన్నగిల్లాయి. ఇది ఇలా ఉండగా జిల్లాలో ఆర్థిక హంగూ ఆర్భాటం, గల డి సి సి బి ఛైర్మన్ పదవిని బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితిష్ రెడ్డి అధిష్టానంతో చర్చించి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, జిల్లా అధ్యక్షుడు, కడప జిల్లాలోని ఎమ్మెల్యేలు ఒక నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. దీనికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డి కూడా " సై "అన్నారని తెలిసింది. మార్చి నెలాఖరులోగా డిసిసిబి ఛైర్మన్ నామినేటెడ్ జీవో వెలువడే అవకాశం ఉంది.

కౌన్సిల్‌లో వైసీసీకి ఝలక్

సభకు హాజరు కాని అధికారులు

అధికారులను సస్పెండ్ చేయాలని వైసీపీ సభ్యుల ఆందోళన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పురపాలక అత్యవసర సమావేశం మున్సిపల్ ఛైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ సభ్యులు మరియు కాంగ్రేస్ పార్టీకి చెందిన సభ్యుడు గైర్హాజరు అయ్యారు. వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీకి చెందిన సభ్యులు 21మందితో పాటు ఛైర్మెన్ హాజరై సభ జరిపేందుకు సిద్ధం అయ్యారు. మున్సిపల్ అధికారులు ఎవ్వరూ హాజరు కాకపోవడంతో చైర్‌పర్సన్ మున్సిపల్ ఆర్డీకి ఫోన్ ద్వారా 21మంది సభ్యులు తాను హాజరైన సమావేశానికి అధికారులు ఎవ్వరు హాజరు కాలేదన్న విశయాన్ని ఆర్డీకి తెలియజేయగా ఆర్డీ తాను కమీషనర్ గారితో మాట్లాడుతానని తెలియజేశారు. సభను అర్ధగంట పాటు వాయిదా వేస్తున్నట్లు ఆ లోపు అధికారులు హాజరైతే సభను కొనసాగిస్తామని తెలిపారు. అర్ధగంట అయినా అధికారులు హాజరు కాకపోవడంతో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ సభ్యులు ఆందోళన చేపట్టారు. అభివృద్ధి పట్టని అధికారులను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. దాదాపు గంట పాటు ఆందోళన చేసినా అధికారులలో స్పందన లేదు. సాయంత్రం వరకు వైసీపీ సభ్యులు ఆందోళన చేపట్టడంతో కమీషనర్‌తో ఫోన్‌లో సంప్రదించడంతో ఆరోగ్యం బాగలేక రాలేదన్నారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా చూస్తామని ఈ సమావేశాన్ని సోమవారం సాయంత్రం జరిపేందుకు తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ వివరణ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.